# కళావేదిక



## సజీవ పాత్రలతో 'ప్రజా నాయకుడు'

హైదరాబాద్, సెప్టెంబర్ 7 (వి.వి) : గత ఏడేళ్ళుగా నగరంలో నాటకరంగ అభ్యుదయానికి కృషి సల్పుతున్న రసరంజని సంస్థ కొత్తగా ప్రజానాయకుడు' పేరున టంగుటూరి ప్రకాశం జీవిత చరిత్రను నాటకంగా మలిచి రవీంద్రభారతిలో ప్రదర్శించింది. నీతి, నిజాయితీలకు రాజకీయాలలో ప్రతీకగా నిలిచిన ఆనాటి సహరాజకీయ నాయకులతో అభిప్రాయ భేదాలవల్ల, రాజకీయంలో వ్యూహచతురతలోపం వల్ల ప్రకాశం నిలవలేక పోయిన విధానాన్ని ఈనాటకం వ్యక్తపరచింది. ప్రకాశం వృత్తికి ప్లీడర్ అయినా రాజకీయనాయకుల సరసన నిలువలేకపోవడం చూస్తే లాయర్లకన్నా రాజకీయనాయకులు ఎంత తెలివైనవారో తెలుస్తుంది. రాజకీయాలలో యుక్తులు, కుయుక్తులకే ప్రాముఖ్యత ఉంటుందని నిరూపించిందీ నాటకం. దీనిలో మొదటి భాగం ప్రకాశం బాల్యంలో బీదరికంలో కష్టాలు తల్లీ, కొడుకుల ఆత్మీయతల సన్నివేశాలు, తల్లిగా సుబ్బమ్మ పాత్రలో శ్రీ బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి నటనకు ప్రేక్షకులు జోహారులర్పించారు. తన సంతానం పట్ల తల్లి చూపించే ప్రేమాభిమానాలు బుర్రా ప్రదర్శించిన శైలి, గురువు హనుమంతరావునాయుడు సన్నివేశాలు కూడా చక్కగా పండాయి. నాటకం రెండవ భాగంలో అవిభాజ్య మద్రాసు రాష్ట్రంలో శ్రీ ప్రకాశం రాజగోపాలాచారితో అభిప్రాయభేదాలు, ప్రత్యేకాంధ్ర ఏర్పడ్డాక పట్టాభి సీతారామయ్యతో స్పర్ధలు, తదనంతరం ముఖ్యమంత్రి కావడం తదితర సన్నివేశాలలో నటన ఆ పాత్రకు సంపూర్ణతనిచ్చింది. రంగస్థల నాటక కళలో నిష్ణాతులైన శ్రీ మొదలి నాగభూషణ శర్మ దర్శకత్వంలో పరిపూర్ణ నాటకీయతతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. తల్లీకొడుకుల సన్నివేశాలలో ఆయన రాసిన డైలాగులు కంట తడిపెట్టించాయి. రంగస్థల ప్రమోక్త శ్రీ చాట్ల శ్రీరాములు ప్రకాశం పాత్రలో జీవించారు. అలాగే చిలకమర్తి పాత్రలో శ్రీ క్రమదాటి వెంకటేశ్వర శర్మ, సూర్యకుమారి పాత్రలో సురభిశ్యామల అద్భుతంగా నటించారు. నాటకానికి ఎస్. మోహన్ గాత్రాన్ని అందించారు. నిర్మాణ నియంత్రణ శ్రీ గరిమెళ్ళ రామమూర్తి. (టి.ఆర్.)

✪ సాయంత్రం 6.30 గంటలకు రసరంజని ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ప్రజానాయకుడు నాటక ప్రదర్శన.

బుధవారం 8-9-1999

విశాలాంధ్ర

ఆంధ్రప్రభ మంగళవారం 24 ఆగస్టు 1999

## 'ప్రజానాయకుడు' స్ఫూర్తిదాయకమైన నాటకం

'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం గురించి రసరంజని నిత్య నాటక ప్రయోగ సంస్థ సోమవారం సాయంత్రం "ప్రజానాయకుడు" నాటకాన్ని స్ఫూర్తి దాయకమైన రీతిలో ప్రదర్శించారు. ప్రకాశంగారు రాసిన "నా జీవిత యత్ర" స్వీయ చరిత్ర ఆధారంగా ప్రొఫెసర్ మొదలి నాగ భూషణశర్మ రాసిన ఈ నాటకంలో పేద కుటుంబంలో పుట్టి, చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి,తల్లి పూటకూళ్ళమ్మగా సంపాదించిన స్వల్పాదాయంతోచదువుకున్న ప్రకాశంపంతులు సహృదయులయిన మాష్టారు, నాయుడుగారు వంటి వారి సహకారంతో లాయరు వరకూ చదువుకున్న రాజమండ్రిలో ప్రాక్టీసు చేస్తూ లండన్‌వెళ్ళి బారిష్టరుగా పట్టా పొందన వైనం కళ్ళకు కట్టించారు. ప్రకాశం తల్లిగా అనుభవజ్ఞులైన స్త్రీ పాత్రధారి బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి పాత్రకు జీవం పోసి ప్రేక్షకులను చెమ్మగిలచేశారు. ప్రౌఢ ప్రకాశం పాత్రలో చాట్ల శ్రీరాములు ప్రకాశంగారి హుందాతనాన్ని,నిర్భీకతను, మూర్తీభవింపజేశారు. ప్రజే ప్రకాశం,ప్రకాశమే ప్రజలు" అని నిదించిన ప్రకాశం-గారు ఆ నినాదం స్వోత్కర్షకాదనీ, అక్షరసత్యం అనీ నిరూపించే ఘట్టాలతో ఈ నాటకం అడుగడుగునా ఉత్కంఠ భరితంగా సాగింది. బ్రిటీషు వారి తుపాకీ గుండ్లకు ఎదురొడ్డిన లోహపు గుండె గల ప్రకాశం పేదవారి కన్నీళ్ళు తుడవడానికి వెన్నవలె కరిగిపోయే హృదయం కల వారు. తన రాజకీయాధికారాన్ని వినియోగించి పెద్దలకు సేవలందించ చట్టాలను రూపొందించడం, పరిపాలనా చర్యలు చేపట్టి అమలు చేయడంలో ఎంతటి ఉద్దండులనైనా అవసరం వస్తే ఎదిరించే గుండెదిటవు కలిగిన వాడు,నిజాయితీగా నిలబడి రాజకీయునిగా ఆంధ్రుల ప్రప్రథమ ముఖ్యమంత్రి అయిన ప్రకాశం కీర్తికాయం ఎప్పటికీ ప్రజల మనసులలో నిలిచి ఉండేదని ఈ నాటకం నిరూపిస్తుంది. ఈ నాటకం రవీంద్రభారతిలో మంగళవారం బుధవారం కూడా సాయంత్రం 6.30 నుండిప్రదర్శిస్తారు. తిరిగి సెప్టెంబర్ 6, 7, 8 తేదీలలో కూడా పరదర్శిస్తారు.

—చాగంటి



'ప్రజానాయకుడు' నాటకంలో దృశ్యం